


సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 16 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


## మానవీయ కోణంలో...

# పని చేయండి!

క్షేత్ర స్థాయిలో పర్యటించండి..

వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలి

ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి

అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తాం

సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం, హామీలన్నీ అమలు చేశాం

ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరిగింది..

కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో సీఎం దిశా నిర్దేశం

జిల్లా ప్రగతి, సంక్షేమ-అభివృద్ధిపై వివరించిన కలెక్టర్...



**జిల్లా కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. ఈ సమావేశానికి కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు.**

కడప బ్యూరో - మేజర్ న్యూస్

తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడు తూకొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు, క్యాబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ..మిగతా 2వపేజీలో

అన్ని వ్యవస్థలను అమ్మే పనిలో

7లో

## కూటమి ప్రభుత్వం

రాష్ట్ర ప్రజలను కళ్ళు ఉన్న కబోదులను చేస్తున్న అధికార ప్రతినిధులు ప్రైవేటీకరణ పేరుతో తన అనునాయులను ఆదుకోవడమే అంతర్గత లక్ష్యం



ప్రజల్లో పోలీసులపై నమ్మకం

## మరింత పెంచుతా



అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతా

జిల్లా నూతన ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన షెల్కే నచికేత్ విశ్వనాథ్

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో పోలీస్ వ్యవస్థ పై ప్రజల్లో మరింత నమ్మకం వచ్చేలా తనదైన రీతిలో శాంతి భద్రతలు కాపాడుతానని జిల్లా నూతన ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు, సోమవారం జిల్లా నూతన ఎస్.పిగా షెల్కే నచికేత్ విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలతో జిల్లా ఎస్.పిగా బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మీడియాతో మాట్లాడుతూ ..మిగతా 2వపేజీలో











ఆర్కే వ్యాలీలో ఇంజనీర్స్‌డే

## వేడుకలు

వార్త 7పేజీలో

అర్జీదారుల సమస్యలను

## పరిష్కరించాలి

డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

వార్త 5పేజీలో

హెచ్‌పీసీఎల్ టెండర్లలో కడప

## స్థానికులకు చుక్కెదురు

టెండర్లు తమిళనాడు వారికి..

కడప డ్రైవర్లు రోడ్డున...

వార్త 8పేజీలో




## ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత పెంచుతా

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఎస్.పిగా విధులు నిర్వర్తించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు, అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, డి.జి.పిలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని అధికారులు, మీడియా, ప్రజల భాగస్వామ్యంతో డ్రగ్స్, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, గట్టి నిఘ పెట్టి ఉక్కు పాదం మోపుతామన్నారు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, శివ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యుసిఐఎల్ అధికారులపై మండిపడ్డ కేకే కొట్టాల గ్రామస్తులు

### మాకు న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తాం



పులివెందుల రురల్, మేజర్న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించకుండా తమకు న్యాయం చేయకుండా కేవలం సమావేశాలతో సరిపుచ్చుతున్నారని పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేముల మండలం కేకే కొట్టాలపల్లి గ్రామస్తులు యూసీఐఎల్ అధికారులపై మండిపడ్డారు. పులివెందులలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య నేతృత్వంలో యూసిఐఎల్ అధికారులు జిఎం సుమన్ సర్కార్, డిజిఎం విజయకుమార్, భూసేకరణ అధికారి నవీన్ కుమార్ రెడ్డిలతో కలిసి గ్రామస్తులు భేటీ అయ్యారు .ఈ సందర్భంగా గ్రామ సమీపంలోని టైలింగ్ పాండ్ నిండిపోవడం వల్ల తీవ్ర భయాందోళనలను గురవుతున్నామని అంతేకాక తమ గ్రామానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి పునరావాసం కింద తమకు తగిన వసతులు సౌకర్యాలు కల్పించి గ్రామం మొత్తాన్ని యు సి ఐ ఎల్ పరిధిలోకి తీసుకొని తమను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా ఈసీఐఎల్ అధికారులకు విన్నవించారు. 2017 నుంచి తమ గ్రామ సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కేవలం వారి అవసరాల కోసం తమను వాడుకుంటున్నారని, రాజకీయ పార్టీల నాయకులు కూడా తమ సమస్యను పరిష్కరిస్తామంటూ లాలూచీపడి వారు బాగుపడుతున్నారని తమ బతుకులు బాగు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా కేకే కొట్టాల సమీపంలోని టెలింగ్ పాండ్ నిండిపోయే దశకు చేరుకున్న సమయంలో దాని ఎత్తును పెంచి పెంచేందుకు గ్రామస్తులు అంగీకరించకపోవడంతో సోమవారం యూసీఐఎల్ అధికారులు వారితో భేటీ అయ్యారు.. సిఎస్ఆర్ నిధుల కింద ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని తమ గ్రామంలో అవసరమైన తాగునీరు విద్య వైద్యానికి కూడా తాము నోచుకోవడం లేదని ధ్వజమెత్తారు. తాజాగా టైలింగ్ పాండు నిర్మాణం ఎత్తు పెంచుకుంటూ పోతున్నారని దానివల్ల తమ గ్రామస్తులకు జరిగే అన్యాయం కష్టం నష్టం గుర్తించడం లేదని వారు గర్జించారు. తమ సమస్యను పూర్తిగా పరిష్కరించి తమ గ్రామాన్ని పూర్తిగా యుసిఎల్ అధికారులు తీసుకొని గ్రామంలో ప్రతి ఒక్కరికి పునరావాస పథకం కింద ఇల్లు ఆర్థిక సహాయం చేసి, ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత టెలింగ్ పాండు నిర్మాణాలు చేపట్టాలని ఒకవేళ కాదు కూడదని నిర్మాణాలను చేపడితే తాము మూకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకులు హరీష్ కుమార్, వేముల టిడిపి నాయకులు చాపాటి శ్రీనాథ్ రెడ్డిలు యూసీఐఎల్ అధికారులతో భేటీ అయి గ్రామస్తుల సమస్యలను వారికి వివరించారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే తాము ఎలాంటి కార్యక్రమాలు జరపనివ్వమని తెలిపారు .ఈ సందర్భంగా జిఎం సుమన్ సర్కార్ సమాధానమిస్తూ గ్రామస్తుల సమస్యలను తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం అయ్యేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య ,డీజీఎం విజయకుమార్, భూసేకరణ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, జనసేన పులివెందుల నియోజకవర్గం హరీష్ కుమార్, ఆలూరు రాజేష్ బాబు, సర్పంచ్ రంగనాథం ,మోహన్ బాబు, రాజేష్ ,శివ ఇతరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో పని చేయండి!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను అని సీఎం చెప్పారు.

### ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి..

ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తామని చెప్పిన హామీని విశ్వసించే ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. చెప్పినట్టుగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృధా అవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తి కీలకం. ఉచిత బస్సు ప్రయాణం-స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది. పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా. దీపం2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ... ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి." అని సీఎం వివరించారు.

### జిల్లా ప్రగతి, సంక్షేమ-అభివృద్ధిపై వివరించిన కలెక్టర్...

ఈ సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లాపై సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... జిల్లా రూపురేఖలను మార్చడంలో జిల్లా కలెక్టర్లు కీలకమైన వ్యక్తులని, ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లు అని... ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కలెక్టర్లు పనిచేయాలని, ప్రభుత్వం అందించే సేవలన్నింటిలోనూ సంతృప్తి స్థాయి కొలమానంగా ఉంటుందని సంతృప్తి స్థాయి లో ప్రజలకు సేవలను అందించాలని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదు

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

### కడప సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో ప్రజా సమస్యలపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, అలసత్వం ఉండరాదని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇతర ప్రత్యేక విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ జిల్లాను అధ్యయనం చేసి శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల కు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే పోలీస్ అధికారులపై చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారితో వ్యక్తిగతంగా ఇంటరాక్ట్ అవుతామన్నారు. హోమ్ గార్డ్ స్థాయి నుండి అదనపు ఎస్.పి స్థాయి వరకూ తనను ఎప్పుడైనా కలవచ్చని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, కడప సబ్ డివిజన్ లో సి.ఐ లు, ఎస్.ఐ లు, ప్రత్యేక విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## పోరుమామిళ్లలో జోరుగా ప్రభుత్వ భూముల దోపిడీ

### సర్వేనెంబర్ 622 పై సమగ్ర విచారణ చేపట్టాలి

### సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ముత్యాల ప్రసాదరావు డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు యదేచ్చగా దోచుకుపోయే సందర్భాలు రోజురోజుకు బయటపడుతున్నాయి. పట్టణములోని రంగసముద్రం రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 622 విస్తీర్ణం 34 సెంట్లు కలదు. ఈ నెంబరు ఆక్రమణకు గురి అయిందని, ఇలాంటి ప్రభుత్వ భూములు ఎన్నో ఆక్రమణలకు గురి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ హ్యూమన్స్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు బహిరంగంగా హెచ్చరించారు. ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం వల్ల ప్రజాస్వామ్యానికి ఇది తీవ్ర హానికరంగా మారుతున్నాయి. ప్రభుత్వ ఆస్తుల అదుపు తప్పకూడదని ముత్యాల ప్రసాద్ రావు స్పష్టం చేశారు. కనుమరుగైన ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖలో పనిచేసే అధికారుల నిర్లక్ష్యం, అనుమానాస్పద పాత్ర వెనుక నేరుగా ఉంటే వారికి అరికట్టేలా, సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు. కలెక్టర్, జెసి, ఆర్డీవో లచే తక్షణం కఠిన చర్యలు తీసుకుని, సీజ్ చర్యలు, రెస్టోరేషన్ ఆర్డర్లు, క్రిమినల్ కేసుల నమోదు వంటి చర్యలు మినహాయింపులు లేకుండా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్సిపి శ్రేణులు సిద్ధం కావాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలకు వైఎస్ఆర్సిపి శ్రేణులు సిద్ధం కావాలని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాలు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్నికల షెడ్యూల్ ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని ప్రకటించారని, అక్టోబర్ 15లోగా ఓట్ల పునర్విభజన, రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల లిస్టు సిద్ధం చేయాలని, నవంబర్ 1 నుండి 15వ తేదీలోగా అధికారుల నియామకాలు పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా ఈవీఎంలు. సిద్ధం చేయాలని. డిసెంబర్ 15 లోపు పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, 2026 జనవరిలో నాలుగు దశల్లో ఎన్నికలు పూర్తి చేస్తామని చెప్పారని అరె తెలిపారు ఇప్పటి నుండే వైసీపీ శ్రేణులు కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు రాష్ట్రవ్యాప్తంగా అందరూ సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో, పట్టణాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని కూటమి ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అందుకే కూటమి ప్రభుత్వం ముందుగానే స్థానిక సంస్థల ఎలక్షనకు షెడ్యూల్ ప్రకటించారని ఆయన తెలిపారు.

సూర్య
www.suryaa.com



# ఇంజనీర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

### దేశానికి గర్వకారణం ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** భారతరత్న, దేశ గర్వకారణమైన మహానీయ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ప్రతి ఏడాది జరుపుకునే జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ఇంజనీర్లందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర అపూర్వమని, వారి సృజనాత్మక ఆవిష్కరణలతో జాతి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని గుర్తుచేశారు. ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యా ప్రదాతగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన కృషి భారతదేశానికి గర్వకారణ మని, ఆయన ఆవిష్కరణలు, ఆలోచనలే నేటి తరాల ఇంజనీర్లకు మార్గదర్శకమని పేర్కొన్నారు.

# శివయ్యకు విశేష పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మిట్టమ ల్లేశ్వరునికి సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర “ నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి, నిర్వ హకులు మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం లో న్యాయం జరగకపోతే, రాష్ట్ర జేఏసీ కార్యాచరణ అనుగుణంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, కడప జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలసపాడు ఎంపీడీఓ మహబూబ్ బీ కి రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ముందస్తు సమ్మె నోటీసు అందించడం జరిగింది. ఈ సందర్బంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆశయం అయిన విజన్ - 2047 లక్ష్య సాధన కొరకు రాష్ట్ర అభివృద్ధి లో గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగులను భాగస్వామ్యం చేసి, సరైన రీతిలో వినియోగించు కోవాలని, వాలంటీర్ విధులు అయిన ఇంటి, ఇంటికి తిరిగే సర్వే ల నుండి విముక్తి కల్గించాలని, స్పష్టమైన జాబ్ చార్ట్ అమలు చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ కాలానికి సంబందించి నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, అక్టోబర్ నాటికి 6 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొనే వారికి ఆటోమెటిక్ స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, సచివాలయ ఉద్యోగులకు శాఖల వారిగా ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసి త్వరిగతిన పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమం లో మండల జేఏసీ నాయకులు రాజేష్, యశ్వంత్ సాయి, నరసింహ, త్రివేణి, మేఘన తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు వారి బాత్రూం - స్కూల్ ఆవరణంలో లెట్రిన్ గుంత

### విద్యార్థుల కాళ్ళకే కాలుష్యం- అధికారులు ఎందుకు మౌనం - బడి ప్రాంగణంలోనే కలుషిత వాతావరణం - పరిశుభ్ర గ్రామాల కళ ఎలా నెరవేరుతుంది - రాష్ట్ర ప్రభుత్వం సంకల్పానికి చెక్కుచెదరని మచ్చ

**వల్లూరు మేజర్‌న్యూస్ :** పిల్లలకు చదువే భవిష్యత్తు అంటారు, కానీ ఈ స్కూల్లోని దుస్థితి చూస్తే %-% చదువు కన్నా ముందు ఆరోగ్యం కాపాడుకోవడమే పిల్లల ముందున్న అసలైన సవాల్ గా మారింది, వల్లూరు మండల పరిధిలోని కేబిజే నగర్ ఎంపీ పీ పాఠశాల ఆవరణంలోనే పక్క ఇంటి లెట్రిన్ గుంత నెలల తరబడి పిల్లల కన్నుల ఎదుట ఉంది, లెట్రిన్ గుంత ఎవరి అనుమతితో పక్కింటి వారు నిర్మించిన, ఈ లెట్రిన్ గుంత స్కూల్ కాంపౌండ్ లోపల స్కూల్ వాకిటికే ఎదురుగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యార్థులు అదే ప్రాంగణంలో మధ్యాహ్న భోజనం చేస్తున్నారని, దానికి దగ్గరగా శౌచాలయం ఉండటం హాస్యాస్పదం మాత్రమే కాదు ప్రమాదకరం కూడా ఉంది, ఇది ఎన్నో రోజులుగా ఇలా ఉంటే పిల్లలు ఎలా ఉంటున్నారు, అక్కడ ఈ సమస్య కొత్తది కాదు గ్రామస్తుల కథనాల ప్రకారం ఇది అనేక రోజులుగా కొనసాగుతోంది, అప్పటి నుంచి ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఒక్క అడుగు ముందుకు వేయలేద, గ్రామస్తులు ఫిర్యాదు చెయ్యాలా అప్పుడే పట్టించుకుంటారా అంటూ పట్టించుకోని తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పిల్లలు అక్కడ రోజూ అసహ్యకరమైన వాసనతో ఉండి చదువు చెప్పుకోవడం చూస్తుంటే, ఎవరి మనసైనా కలవాల్సిందే, ప్రభుత్వం చెబుతున్న పరిశుభ్ర గ్రామీణ భారత్ ఇదేనా, ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రతపై ఎంతో సంకల్పంతో ముందడుగు వేస్తోంది, స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ అంటూ కార్యక్రమంతో స్కూల్లు అభివృద్ధి చెందుతాయనుకుంటే, ఇక్కడ మాత్రం అది భయంకరంగా నిజంగా విరుద్ధంగా మారుతోందన్నారు, ఈ లెట్రిన్ గుంత పిల్లల హక్కులపై నేరంగా మారుతోంది, ఒక ప్రజా ప్రతినిధులు సర్పంచ్



ఇంటి లెట్రిన్ గుంత స్కూల్ ఆవరణంలో ఉండటం ఏంటి అని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు, ఇది తెలియకుండా ఉన్నారా లేక తెలిసి కూడా ఎవరికైనా భయపడుతున్నారా, ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమేనా లేక దీని వెనక రాజకీయ రక్షణ ఉందా అని ఊహాగానాలు వెలుస్తున్నాయి, అసలు స్కూల్ భూమిలోకి పక్కింటి లెట్రిన్ ఎలా చొచ్చుకువచ్చింది, స్కూల్ యాజమాన్యం, గ్రామ పంచాయతీ, పీడబ్ల్యూడి, విద్యాశాఖ %-% ఎవరు దీనికి బాధ్యత వహించాలి,కనీసం ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా తక్షణ స్పందననిచ్చి, స్కూల్ ప్రాంగణం నుంచి లెట్రిన్ గుంతను తొలగించి, పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై వల్లూరు ఎంఈఓ1 ఎస్ నాగరత్న ను వివరణ అడగగా ఈ స్కూల్ ఆవరణంలోని లెట్రిన్ గుంత గురించి మండల పరిషత్ అధికారి గారికి, డి ఓ సార్ గారికి దృష్టికి తీసుకెళ్లాం దీనిపై వారు పరిశీలిస్తున్నారు అని చెప్పుకుచ్చారు.

## మెగా డి.యస్.సి.-2025 అభ్యర్థులకు సూచనలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్.కడప జిల్లా నందు మెగా డి.యస్.సి. 2025 కు సంబందించి ఎంపిక పరిధిలోకి వచ్చిన అభ్యర్థుల ధృవపత్రాలను సవివరంగా పరిశీలించి, మేనేజ్మెంట్ వారీగా, పోస్టు వారీగా తుది ఎంపిక జాబితాలను రూపొందించడము జరిగినది. ఈ తుది ఎంపిక జాబితాలను మెగా డి.యస్.సి అధికారిక వెబ్సైటు నందు అందుబాటులో ఉంచడమైనది. ఈ జాబితాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకొనుటకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయమునందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడమైనది. శ్రీ అనిల్ కుమార్, సహాయసందాలకులు సెల్. నెం. 9959322209 మరియు శ్రీ ప్రదీప్ కుమార్, పర్యవేక్షకులు, సెల్ నెంబర్ 9948121966 గారు తెలియచేయుచున్నారు. గారిని సంప్రదిం చవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి డా. షంషుద్దీన్ తెలిపారు.

## ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలి

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ సూపర్ వైజర్ లకు సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా మరియు రివ్యూ నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించున గృహాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహిం చాలని,ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలి అని ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్లు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తోట్లు,నీటి డ్రమ్ములు,బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని డాక్టర్: ఖాజా మొద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమములో సింహాద్రిపురం వైద్యాధికారి డాక్టర్: కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ విజయలక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 17 న శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఆంధ్ర కర్ణాటక విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నందు రేపు బుధవారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి విశ్వబ్రాహ్మణ వయో యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గాయత్రి సమేత శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవాలు వైభవంగా జరుగుతాయని శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి వారి వయో యువజన సంఘం వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ , విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మర పార్వతమ్మ పాల్గొంటారు. బుధవారం పతాక ఆవిష్కరణ ,బిందెతీర్థం, సామూహిక కుంకుమార్చన , మహా అన్నదాన కార్యక్రమం, శ్రీ విశ్వకర్మ భగవానుని గ్రామోత్సవం కోలాటం,నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి విశ్వబ్రాహ్మణులు కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి హిందీభాష దోహదం

### - ట్రిపుల్ ఐటీ అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** హిందీ భాష దేశ ఔనత్యానికీ ప్రతికని, భిన్నత్వంలో ఏకత్వానికి దోహద పడుతుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ అన్నారు. సోమవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 1,6 విభాగాల ఆధ్వర్యంలో జాతీయ హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి డా.కోనప్ప మాట్లాడుతూ హిందీ భాష వల్ల దక్షిణ ఆసియాలో ఎక్కడైనా మాట్లాడేందుకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలు రాసేందుకు సులభతరం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి హిందీ భాషను రాయడం, చదవడం, మాట్లాడేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఓటు దొంగతనం' ...పై కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ ఉద్యమం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



**కడప ఎడ్యుకేషన మేజర్‌న్యూస్ :** భారతదేశంలో ఎన్నికలు, ప్రజాస్వామ్యం, ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ ఓ సంపూర్ణ ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం, భారతీయ జనతా పార్టీ కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నట్లు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సెప్టెంబర్ నెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు 'ఓటు దొంగ - గద్దె దిగు' (ఓట్ చోర్ - గద్దిచోడ్) అనే నినాదంతో భారీగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు వివరించారు. ఇటీవల జరిగిన జూమ్ మీటింగ్ లో రాష్ట్రస్థాయి కార్యవర్గం, ఇతర నేతలతో ఈ మేరకు ఆమె ఆదేశాలు ఉద్యమ నిర్దేశకత్వం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లా నుంచి ఒక లక్ష సంతకాలు సేకరించి అధిష్టానానికి నివేదించాల్సి ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రజల ఓట్లను దొంగతనం చేస్తోందని ఆ ఓట్లను తద్వారా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కి అనుకూలంగా చూపిస్తున్నట్లు ధ్వజమెత్తారు. ఈ విధంగా ఓట్ల దొంగతనంతో భారతీయ జనతా పార్టీ మహారా,ష్ట్ర, హర్యానా, గుజరాత్ , మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఇతర రాష్ట్రాల్లో ఓట్ల దొంగతనం ద్వారా దొంగ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిందని ఆరోపించారు. అంతేకాకుండా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్డీఏ ప్రభుత్వం కూడా సుమారు 70 నుంచి 80 ఎంపీ స్థానాల్లో ఓట్ల దొంగతనానికి పాల్పడి మెజార్టీ సాధించినట్లు విమర్శించారు. ఈ ఓట్ల దొంగతనం అరికట్టేందుకు ప్రజల ఓటు భద్రత కోసం, ప్రజల్లో చైతన్యం కలిగించి తద్వారా భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణను ఆరంభించినట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రజలు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకుగాను కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని కోరారు. కేవలం తమ ఓటు హక్కు నే కాపాడుకోవడమే కాకుండా, అత్యంత ప్రమాదంలో పడిన దేశ రక్షణకు కూడా ప్రజలు నడుంబిగించాలని పిలుపునిచ్చా. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, సి.ఎస్.ఈ.విభాగాధిపతి డాక్టర్ జి. మురళి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు డాక్టర్ ఏ.దామోదర్ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు మురళి, మాధవరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు రాగి ముద్ద, పప్పు ఏర్పాటు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రతి శుక్రవారం పేదల కోసం రాగి సంగటి ముద్ద, పప్పు ఏర్పాటు చేసినట్లు వేంపల్లె మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ వెల్లడించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయం ఎదుట కొయ్యల డిపో శీను, టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆధ్వర్యంలో రాగి సంగటి ముద్ద, పప్పు, చట్నీ పంపిణీ చేశారు. అనంతరం మహమ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రతి శుక్రవారం వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అంజీ తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండలంలోని సోమిరెడ్డి పల్లె ఇన్చార్జి పంచా యతీ కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య బ్రహ్మం గారిమఠం టౌన్ లో ఉన్న సచివాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డిపల్లి పంచా యతీలో ఉండే త్రాగునీటి సమస్య, పారిశుద్ధ సమస్యలను పూర్తి చేస్తాన న్నారు. అలాగే సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. ఈయన చౌదరి వారి పల్లె రెగ్యులర్ కార్యదర్శిగా, అలాగే ఈ ఓ పి ఆర్ డి గా విధులు నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతగా సోమిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టారు.

# ఆధునిక యుగ మరొక విశ్వకర్మ

## - మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆధునిక యుగంలో మరొక విశ్వకర్మ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ దేశ నిర్మాణ రంగంలో ఆయన పాత్ర విశిష్టమైందని, తిరుమల ఘాట్ నిర్మాణం, విశాఖ సముద్ర కోత నుంచి కాపాడారన్నారు. అలాగే జలాశయం ఆటోమేటిక్ వరద గెట్ లు తెరిచే విధానాన్ని తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంతుసుమన్, చంద్ర, రవి, జనసేన నాయకులు మల్లికార్జున, శ్యామ్, లక్ష్మినారాయణ, దేవా, మనోజ్ రెడ్డి, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ఆదర్శం

## - ఇంజనీర్లు సమాజ నిర్మాతలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు . సోమవారం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్, బహుముఖ ప్రజ్ఞాశాలి మహా మేధావి, మేధస్సులో బృహస్పతి వంటి వాడని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వెంకటేష్, బద్రీ పాల్గొన్నారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి

## తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదుల పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి పరిష్కారం చూపాలని మండల అధికారులకు తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు .సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. పలువురు రైతులు తహసీల్దార్ తో ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల ద్వారా వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ శివకుమార్ , ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 121 మంది అర్జీలు అందజేశారు, ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం , మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డికి మంచిపేరు వస్తుందనే మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం

## మాజీ ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతోనే చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురాం రెడ్డి అన్నారు.కడప జిల్లా పులివెందులలో నిర్మించిన మెడికల్ కళాశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని కోట్లు ఖర్చు పెట్టి పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే ఉదేశ్యంతో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీలను అటాచ్డ్ హాస్పిటల్ తో కలిపి నిర్మించడం జరుగుతుందని. సామాన్య ప్రజలకు, పేద ప్రజలకు విద్య,వైద్యం అబ్బాలనే వారికి ఈ కాలేజీలు అందుబాటులో ఉండాలనే కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఈ కాలేజీ లు ప్రారంభం అయితే జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతో నేడు చంద్రబాబు నాయుడు కుట్రపన్ని ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరానికి ఇవ్వటం కోసం నిన్న ఒక జీవో విడుదల చేశారన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పటి నుండి ఈరోజుటికి కూడా భారతదేశంలో ఏరాష్ట్రంలో లేనటువంటి కార్యక్రమాలు కొన్ని అయన చేశారన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యం విషయంలోనే కాకుండా ఫీజు రీయంబర్స్మెంట్ పెట్టి మరెంతో మంది పేద కుటుంబం నుండి వచ్చిన విద్యార్థులను ఈరోజు విదేశాలలో పెద్ద పెద్ద డాక్టర్లు ఇంజనీర్లను చేసిన ఘనత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. ఆరోగ్యశ్రీ కింద వేలాదిమంది ప్రాణాలను కాపాడిన ఘనత ఎవరిదని అడిగారు. ఈరోజు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళితే హాస్పిటల్ ఫీజులు లక్షల్లో చెల్లించాల్సివస్తుందని. ఒక మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు రావాలంటే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన దౌర్భాగ్యం ఈ రాష్ట్రానికి కలుగుతుందన్నారు. అలాగే ప్రతి కాలేజీలో 50% మేనేజ్మెంట్ సీట్ల కోసం మరియు ఎన్ఆర్ఐ కోటా కింద సీట్లు కేటాయించి పేద ప్రజలకు దక్కాల్సిన చదువులను బడాబాబులకు కట్ట పెడుతున్నాడన్నారు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి మేధావులకు,మెరిట్ విద్యార్థులకు ఇవ్వవలసిన సీట్లను నష్టపోతారన్నారు. ఈ కాలేజీలను ప్రైవేటు పరం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, ప్రజల పైనే ఉందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం కాకుండా ఉండాలంటే ప్రజలు విద్యార్థులు తిరగబడవలసిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా పెట్టుబడి పెట్టి ఈ కాలేజీలను నడపడానికి ముందుకు వస్తే రేపు 2029లో వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని అప్పుడు కాలేజీలను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని కాబట్టి నష్టపోకుండా ఉండాలంటే మీరు ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు మరియు భారీగా విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గ నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ రమణారెడ్డిని అరెస్ట్ చేయాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేష్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని శ్రీ విజయదుర్గ నర్సింగ్ కాలేజీ నందు బత్తల సరస్వతి అనే విద్యార్థిని ఈ విద్యా సంవత్సరం జనవరి లో కౌన్సిలింగ్ ద్వారా కళాశాలలో జాయిన్ అయితే కరెస్పాండంట్ రమణారెడ్డి 15 వేలు రు. సంవత్సరం ఫీజు అని చెప్పి జాయిన్ చేసుకొని, తరువాత సం. నికి 53 వేలు రు. చెల్లించాలని యాజమాన్యం డిమాండ్ చేశారు. అంత ఫీజు చెల్లించలేనని, సర్టిఫికెట్స్ ఇవ్వాలని విద్యార్థిని అడగగా, ఇవ్వమని 8నెలల నుండి వేధించారు. అయినా కూడా 35 వేలు ఫీజు చెల్లిస్తానని విద్యార్థిని చెప్పిన, కరస్పాండెంట్ పాదాలు పట్టుకొని వేడుకున్న వినకుండా వేధింపులకు దిగారు. గత గురువారం(11/09/2025) విద్యార్థిని సరస్వతి, ఆమె అక్క విజయదుర్గ కళాశాలకు వెళ్లి, సర్టిఫికెట్స్ ఇవ్వమని అడగగా లిఅడక్కతినే మీకు చదువులు ఎందుకు లంజ అని, పల్లెల్లో కూలీపనులు చేసుకొనే లంజలు కాలేజీ లలో చదవాలనే బుద్ధి మనుకువాలని,ఇంకా మాట్లాడలేని విదంగా దాదాపు అర్థ గంటసేపు బండ బూతులు తిట్టాడు. కళాశాల కరెస్పాండంట్ గా వుండి ఈ విధంగా విద్యార్థిని వేధించడం, ఇంకా భౌతికంగా దాడులకు పాల్పడ్డిన్నారు. ఆఫీస్ డోర్ వేసి బండ బూతులు తిడుతూ దాడి చేసాడన్నారు, ఈ విధంగా చేసిన కరెస్పాండంట్ రమణారెడ్డిపై మహిళా వేధింపుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలనీ . అదేవిధంగా తక్షణమే ఆయనపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి ఈయనే (రమణారెడ్డి) ఒకే బిల్డింగ్ లో నాలుగు కళాశాలలు పర్మిషన్ తెచ్చు కొని,ఇతర రాష్ట్రాల నుండి విద్యార్థులను తక్కువ ఫీజు అంటూ చేర్చుకొని, తరువాత అధిక ఫీజులు అంటూ వేధింపులకు విద్యార్థినీలను గురిచేసిన సంఘటనాలు అనేకం ఆ కళాశాలలో జరుగుతా ఉన్నాయి .ఈ కళాశాలపై గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని విచారణ జరిపి కళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,అదేవిధంగా కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్.

## ఆర్థిక అక్షరాస్యతే జీవన ప్రగతికి సోపానం

### ఎ.పి.జి.బి.మేనేజర్ కె.నాగేశ్వరరావు




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన పెంపొందించుకోవడం ద్వారా జీవన ప్రమాణాలను పెంపొం దించుకో వచ్చునిస్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గుడిపాడు బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్నెస్ అవేర్నెస్ పై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరావు మాట్లాడుతూ, ప్రతి ఖాతాదారుడు అవగాహన పెంపొందించుకోవాలని ,ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ సభట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు బ్యాంక్ అధికారులు ఎప్పటికీ ఖాతాదారుని ఫోన్ ద్వారా సంప్రదించి ,ఓటీపీలు ఆధార్ నెంబర్లు అడగరని, అవసరమైతే నేరుగా బ్యాంకులో సంప్రదించాలని ,ఖాతాదారులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు బ్యాంకు సేవలను సద్వినియోగపరచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని ఆయన కోరారు. స్థానిక సచివాలయ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ, సచివాలయం సిబ్బంది కూడా , ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం ఓటిపిలు, ఆధార్ నెంబర్లు తెలపాలని, ఫోన్ల ద్వారా సంప్రదిస్తూ ఉంటారని, కానీ మీరు నేరుగా సచివాలయానికి వచ్చి ,ఓటీపీలు ఆధార్ నెంబర్లు చెప్పడం అన్ని విధాల శ్రేయస్కారంగా ఉంటుందని, ఆయన తెలిపారు. హెడ్స్ సంస్థ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కలిగి ఉండాలని, కోరారు బ్యాంకు సేవల పట్ల తాము ముద్రించిన కరపత్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సమాచారాన్ని, తమ కుటుంబ సభ్యుల తోపాటు ఇరుగుపొరుగు వారితో, పంచుకోవాలని ఆయన సూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే ఉదయ్ కుమార్ రిజర్వ్ బ్యాంకు సేవల విశిష్టతలపై అవగాహన కల్పించారు .కె ఎస్ రూరల్ మీడియా కళాబృందం వారి పాటలు సభను అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థినికి డీఎస్సీలో 7వ ర్యాంకు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని బొగ్గుల స్వర్ణలక్ష్మీ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీ (డి ఎస్ సి) ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) విభాగంలో 79 మార్కులతో కడప జిల్లా స్థాయిలో 7వ ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డా. పి.నారాయణ రెడ్డి తెలిపారు. మా కాలేజ్ తరుపున 7వ ర్యాంక్ సాధించడం మా కళాశాలకు గర్వకారణమన్నారు. బి. స్వర్ణలక్ష్మీ 2010-13 బ్యాచ్‌లో బి.ఎస్.సి. (ఎం.పి.సి.) చదివిన విద్యార్థిని అని. చదువులోనే కాకుండా సాంస్కృతిక, సేవా కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొనేదని ప్రిన్సిపల్ వివరించారు. అదే బ్యాచ్‌కు చెందిన టి.ప్రత్యూష గత డి ఎస్ సి (2018)లో ఎస్ జి టిగా ఎంపికై ప్రస్తుతం చిట్వేలిలో సేవలందిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతో పాటు విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలకు ప్రేరేపిస్తూ, ఏ పి ఎస్ ఎస్ డి సి స్కిల్ హబ్ ఆధ్వర్యంలో పైతాన్, జావా, ఒరాకిల్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వంటి సాంకేతిక కోర్సులతో పాటు అరిత్మేటిక్, రీసనింగ్ వంటి అంశాలలో కూడా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది బొగ్గుల స్వర్ణలక్ష్మీని అభినందించారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన షిండే భాస్కర్



**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ ను సోమవారం శ్రీ భగవాన్ రామగిరి బాబా సేవా సమితి చైర్మన్, అక్కాయ పల్లి 40 వ డివిజన్ బి.జె.పి ఇంచార్జీ, సౌత్ సెంట్రల్ రైల్వే కన్సల్టివ్ కమిటీ సభ్యుడు (గుంతకల్ రైల్వే డివిజన్) షిండే రాజా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, భగవాన్ రామగిరి బాబా చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా సత్యకుమార్ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో ప్రక్షాళన చేపడుతున్నారని, ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.మరోవైపు రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తున్నారని వివరించారు.వారు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పరిశీలిస్తే..

లింగాల మండలం మురారి చింతల గ్రామానికి చెందిన తోట వెంకటకృష్ణ అనే వ్యక్తి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మాకు ఊర్లో భూమిని ఆక్రమించుకొని ఆన్లైన్ లో ఎక్కించుకున్నారని మా సమస్యను పరిష్కరించి మా భూమినీ మాకు ఇప్పించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. ప్రొద్దుటూరు మండలం నడింపల్లి కి చెందిన షేక్ షాహిన అనే మహిళ భర్తను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నానని నాకు ప్రభుత్వం మంజూరు చేసే వితంతు పింఛను మంజూరు చేయించాలని అర్జీని సమర్పించారు దువ్వూరు మండలానికి చెందిన పెద్ద ఓబుళపతి మా ఊరు నందు వ్యవసాయ భూమి ఉందని ఆన్లైన్లో నమోదు చేయుటకు తగిన పరిష్కారం చూపగలరని సోమవారం పీజీఆర్ఎస్ హాల్లో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు,ఎస్డీసి వెంకటపతి, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా పర్యాటక అధికారి సురేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేల ఎకరాల ఆ ఆయకట్టుకు నీరెప్పుడో

**నిధుల కొరతతో ఆగిన పనులు గుత్తేదారులు గప్ చుప్.**

**నిధులు కేటాయించి పనులు పూర్తి చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్**

**పెండ్లిమర్రి,, మేజర్‌న్యూస్ :** గాలేరుబి నగరి కెనాల్ పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గం లోని 90 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలని కడప జిల్లా సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, వెంకట రాముడు పెండ్లిమర్రిలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, శ్రీశైలం జలాశయం నుండి వరద జలాలను గండికోట ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి నగరి వరకు వెళ్లవలసిన జి ఎన్ ఎస్ ఎస్ కెనాల్ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఇలా జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన మేల్కొని కడప నగరానికి, కొప్పర్తి పారిశ్రామిక వాడకు త్రాగునీటి ఇబ్బందులను తీర్చాలని,, నిత్యం కరువుతో వలసలను నివారించడానికి, రాయలసీమను కరువు విముక్తి నుండి కాపాడడానికి, రాయలసీమకు జీవ నాడి గా ఉన్న గాలేరు నగరి సుజల స్రవంతి పథకం కమలాపురం నియోజకవర్గం లో ఆగిపోవడం తిరిగి రెండవ దశ పనులను ప్రారంభించి నప్పటికీ నిధుల కొరతతో పనులు నత్త నడకన నడుస్తున్నాయని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం కమలాపురం నియోజకవర్గం లోని 90 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు,, అలాగే కడప మరియు కొప్పర్తి



పారిశ్రామిక వాడకు త్రాగునీటి అవసరాలను తీర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ వెంకట రాములు పేర్కొన్నారు.. ఈ విషయంపై కమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు పి కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఇది వరకే జరిగిందని వారు తెలిపారు...

## మల్లు కేశవను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు మల్లు కేశవరెడ్డిని సోమవారం జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల హైదరాబాదులో ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన కేశవరెడ్డిని ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మీ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తగు సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాడిశెట్టి శివ, పెదనపాడు సాంబశివారెడ్డి, బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధమ చికిత్స కేంద్రం అని మాత్రమే రాయవలెను

**ఆర్ఎంపి పేరు దగ్గర డాక్టర్ అనే పదాలు రాయకూడదు.**

**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మల్లేష్**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రధమ చికిత్స కేంద్రం అని మాత్రమే రాయవలెను, ఆర్.ఎం.పి పేరు దగ్గర డాక్టర్ అనే పదాలు రాయకూడదని డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ మల్లేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో ప్రధమ చికిత్స కేంద్రాలను, మరియు క్లినిక్లను డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ మల్లేష్ తనిఖీ నిర్వహించారు. ఈ తనికెలలో అమీర్ ప్రధమ చికిత్స కేంద్రం , శ్రీ తిరుమల క్లినిక్ లను తనికి నిర్మించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ ఆర్ఎంపీలు కేవలం చిన్నపాటి రోగాలకు, గాయాలకు మాత్రమే చికిత్స చేయాలి. జ్వరం, దగ్గు, జలుబు వంటి సాధారణ సమస్యలకు ప్రాథమిక మందులను మాత్రమే ఇవ్వాలి.ప్రాథమిక ఆరోగ్య సలహాలు వైద్యం, ఆరోగ్యంపై ప్రాథమిక సలహాలు ఇవ్వడం, పౌష్టికాహారం గురించి వివరించడం, పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేయడం వంటివి చేయాలి. ? పెద్ద రోగుల సూచన, క్లిష్టమైన రోగులను లేదా శస్త్రచికిత్స అవసరమయ్యే వారిని పెద్ద ఆసుపత్రులకు లేదా ప్రత్యేక వైద్య నిపుణుల వద్దకు పంపించాలి. క్యాన్సర్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వంటి వాటికి వైద్యం చేయకూడదు నిబంధనలు ఉల్లంగిస్తే సెంటర్ నీ సీజ్ చేసి సిబ్బంది పై చర్యలు తీసుకోబడును అని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ హెచ్. సురేష్ బాబు, ఎం పి హెచ్ ఈ ఓ,పి. రాజగోపాల్, సూపర్వైజర్లు కే. వీరాంజనేయులు, ఎం. శివ గంగరాజు, డి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కడప డిసిహెచ్ఓని వెంటనే సస్పెండ్ చేయాలి

**ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ సంస్థ జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్**




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వైద్య శాఖ లో డిసి హెచ్ఓ గా పనిచేస్తు, అక్రమంగా వెహికల్ పెట్టుకొని దానికి డ్రైవర్ ను ప్రభుత్వ ఉద్యోగిని పెట్టుకొనిన డిసిహెచ్ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని రామావత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా కడప డిఎంహెచ్ఓ లో డిసిహెచ్ఓ గా పని చేస్తు, ప్రొద్దుటూరు లో ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో పని చేస్తున్న షాజహాన్ ప్రభుత్వ ఉద్యోగి, అక్కడ జీతం తీసుకుంటు కడప డిసిహెచ్ఓ కు ప్రయివేట్ వెహికల్ కు డ్రైవర్ గా ఉండడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. వెహికల్ కు అక్రమంగా కూడా బిల్లులు చేసుకుంటూ ప్రభుత్వన్ని మోసం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే డిసిహెచ్ఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల బలీయమైన ఐక్యత శక్తి హిందీ

**ఎల్.ఐ సి. సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్**




**కడప సిటీ మేజర్‌న్యూస్ :** భారతీయులందరినీ ఐక్యంగా ఉంచే బలీయమైన శక్తి హిందీ అని ఎల్ఐసి కడప సీనియర్ డివిజన్ మేనేజర్ జీ.కే.ఆర్.వి రవికుమార్ అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయంలో 2025 సంవత్సర హిందీ పక్షోత్సవాలను ముఖ్యఅతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. అధికార భాషగా హిందీది 76 సంవత్సరాల చరిత్ర అని, ఈ సుదీర్ఘ కాలంలో హిందీ అధికార భాషగా మన జాతి అస్థిత్వానికి జయప్రదంగా ప్రాతినిధ్య వహించిందని అన్నారు. ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో కార్యాలయ నిర్వహణలో, ఉత్తర ప్రత్యుత్తరాలలో, కార్యకలాపాలలో తాము హిందీ వినియోగం వంద శాతం చేస్తున్నామని ఆయన అన్నారు. హిందీని ప్రేమించాలని, గౌరవించాలని, ఆదరించాలని ఎల్ఐసి చెయిర్ పర్సన్ ఆర్. దొరై స్వామి పిలుపు తమకు శిరోధార్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు, పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పక్షంలో ఉద్యోగులకు నిర్వహించే హిందీ సంబంధిత పోటీలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు హరేంద్ర, రమేష్ బాబు, జి.బాబు పాల్గొన్నారు. తొలుత కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఎల్ఐసి చైర్ పర్సన్ దొరై స్వామి పంపిన హిందీ దినోత్సవ శుభాకాంక్షలను పద్మజా కుమారి, శ్రీవాణి చదివి వినిపించారు.

## మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ రమేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ గా డాక్టర్ రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు, కడప డిఎంహెచ్వో కార్యాలయం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు, ఇప్పటి వరకు హెల్త్ ఆఫీసర్ గా పనిచేసిన చంద్రశేఖర్ ను అవినీతి ఆరోపణలతో సొంత శాఖకు పంపించేశారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరము హెల్త్ ఆఫీసర్ ను సంబంధిత అధికారులు సిబ్బంది కలిసి ఆయనను అభినందించారు, అనంతరం ఎం.హెచ్.ఓ విలేకరులతో మాట్లాడుతూ కడప నగరంలో పరిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు, వర్షాకాలం సందర్భంగా నగర ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు, దోమలు లేని నగరంగా కడప ను తయారు చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి కోసం ఓ కొత్త అడుగు

**"మన డబ్బులు మన లెక్కలు" కార్యక్రమం ప్రారంభం**




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** సోమవారం చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని ఇప్పపెంట గ్రామం లో "మన డబ్బులు మన లెక్కలు" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సంఘాల సభ్యులు బహిరంగంగా ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షులు గంధం మోహన్ బాబు మాట్లాడుతూ "ప్రభుత్వం ప్రారంభించిన ఈ కొత్త యాప్ ద్వారా ప్రతి సంఘం మరియు సభ్యుల లావాదేవీలను పారదర్శకంగా పర్యవేక్షించవచ్చు. ఇది నమ్మకాన్ని పెంచి, బ్యాంక్ రుణాల రికవరీ మరియు స్త్రీనిధి రికవరీ వంటి అంశాలలో స్పష్టతను తీసుకురంటుంది" అని వివరించారు. కార్యక్రమంలో మండల ఏ. పి. యం. వెంకటరమణ రాజు ,సి. సి. దశరథ , మరియు వి. ఓ. ఏ. లు కూడా పాల్గొని సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు.

## పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ మండలం పరిధిలోని చింతపుట్టాయా యపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో 32 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 27 దూడలకు నట్టల నివారణ మందులు మరియు 13 సాధారణ చికిత్సలు చేయడమైనది.ఈ కార్యక్రమం నందు దూడల పెరుగుదల మరియు ఆరోగ్యం కొరకు రైతులకు మినరల్ బ్లాక్స్, గేదెల యజమానులకు ఎముకల పొడి అందజేయడం జరిగినది. డాక్టర్ పవన్ కుమార్ గారు మాట్లాడుతూ పశువులు ఎదుకు రావడానికి, యద లక్షణాలు, వాటి ప్రాముఖ్యతను మరియు లింగ నిర్ధారిత ఎదసూది యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగినది. మండల డాక్టర్ లక్ష్మీ నరసయ్య గారు పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహిస్తూ పశువులలో గర్భకోశ వ్యాధులు, వాటి నివారణ,చికిత్సల గురించి రైతులకు వివరించడం జరిగినది. డాక్టర్ నరసింహారెడ్డి గారు పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఏడాదికి ఒక దూడ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది. రైతులు రూ.150 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం వారు లింగ నిర్ధారిత వీర్యము పశువులకు వేయడం జరుగుతుందని, వాటిని రైతులు ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగినది. పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులు, దూడల పెంపకం. లింగ నిర్ధారణ వీర్యముల లాభాలను తరువాత పశువులలో వచ్చే వ్యాధులు యొక్క నివారణ గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమం నందు పశుసంవర్ధక శాఖ సిబ్బంది వెంకటగిరి, ఓబులేసు, నరసింహులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పై రైతులు తమ యొక్క సంతోషాన్ని వెలిబుచ్చారు.

## నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలస పాడు మండలంలో కలసపాడు ప్రజా పరిషత్ కార్యాలయం నం దు నేడు మంగళవారం ఉదయం 10.30 గం టలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పా టు చేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి మహబూబీ బీ తెలిపారు. ఈ సమా వేశం మండల ప్రజా పరిషత్ సభభావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన జరుగును, మండల సర్వసభ్య సమావేశం నకు మండలము లోని ప్రభుత్వ అధికారులు మరియు 13 గ్రామ పంచ యాతీల కార్యదర్శులు ప్రజా ప్రతి నిధులు 13 గ్రామ పంచాయతీల ఎంపీ టీసీలు సర్పంచులు కోఆప్షన్ మేంబర్, మరియు ప్రభుత్వ అన్ని శాఖలకు సంబందించిన అధి కారులు తమశాఖకు సంబందించిన వివ రాలు రికా ర్డులతో తప్పక హాజరుకావల సినదిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కోరడమైనది.ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గం

### జిల్లా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ శారదమ్మ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని జిల్లా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ శారదమ్మ అన్నారు.జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈనెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు జరిగే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శివాలపల్లిలో పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రారంభించారు. అనంతరం పాడి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు.పశువులకు గాలి కుంటూ వ్యాధి రావడం వల్ల కలిగే నష్టాలను వాటి లక్షణాలను వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. 4 నెలలు వయసు దాటిన ప్రతి పశువులకు టీకాలు వేయించాలని ఈ వ్యాధి నివా రణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయో గమన్నారు. అలాగే వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించ వచ్చున్నారు.కావున పాడి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని.65 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.డి శ్రీధర్ లింగారెడ్డి,ఏ డి డి ఎల్ డి ఏ మాధవి,పశు వైద్యులు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎల్ ఎస్ ఏ జి. మౌనిక,హరిత,మోహన్ కళ్యాణ్,రవి,పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## ఆర్కేవ్యాలీలో ఇంజనీర్స్ డే వేడుకలు

### విద్యార్థుల ప్రతిభపై ప్రశంస




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్ శాఖ ఏఇఇ హరీష్ మాట్లాడారు. అధ్భుతాలు సృష్టించేది ఇంజనీర్లే అని, మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితంలో చేసిన అనేక అధ్భుతాలు ఇంజనీరింగ్ యువతకు ఆదర్శమన్నారు. అలాగే ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, సివిల్ విభాగం హెచ్ఓడి ధనుంజయ్, ఎస్ఓ శరవణ్ విధ్యార్ధుల ప్రతిభపై ప్రశంగించారు.కార్యక్రమంలో తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# అన్ని వ్యవస్థలను అమ్మే పనిలో కూటమి ప్రభుత్వం

### రాష్ట్ర ప్రజలను కళ్ళు ఉన్న కబోదులను చేస్తున్న అధికార ప్రతినిధులు

### ప్రైవేటీకరణ పేరుతో తన అనునాయులను ఆదుకోవడమే అంతర్గత లక్ష్యం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అమ్మకానికి పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలకు కనిపిస్తున్నప్పటికీ వారిని కళ్ళు ఉన్న కబోదులుగా మభ్యపెడుతున్నారని, ప్రైవేటీకరణ పేరుతో తన అనునాయులకు ఆర్థికంగా సహాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం విధివిధానాల్లో భాగమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అని కడప జిల్లా నియోజకవర్గాల వైసిపి ఇన్చార్జులు పేర్కొన్నారు. పులివెందుల వై ఎస్ ఆర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ ని కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ,శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీలు డిసి గోవింద్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, మున్సిపల్ చెర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప లు తదితరులు సోమవారం పరిశీలించి చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను కళ్లకు కట్టినట్టు వాస్తవ విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో నిర్మించినటువంటి మెడికల్ కళాశాలకు సంబంధించి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఇచ్చిన సూచనల మేరకే పులివెందుల మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ను అందుబాటులోకి తెచ్చి 50 సీట్లతో మెడికల్ కళాశాలను ప్రారంభించగా కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు అందించిన పులివెందుల కళాశాలలో మెడికల్ కళాశాలకు సంబంధించి తరగతులు వాయిదా పడ్డాయని ఈ ప్రాంత ప్రజల వైద్యం గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించి అడుగులు వేస్తే చిన్న చిన్న కారణాలతో అడుగులను కాల రాస్తున్నారని 546 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మెడికల్ కళాశాల నిర్మాణాలు కొనసాగా ఇప్పటికే 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 90 శాతం పనులను పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు, పేదలు కోరుకునేది విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలేనని అలాంటి విద్య, వైద్యం పేదలకు దూరం చేయాలని చూస్తే సహించేది లేదని, చంద్రబాబుకు పిచ్చి పీక్ స్టేజికి చేరి ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కానీ నెలకొన్నదని, కొట్లు వెచ్చించి వైద్యశాలలను నిర్మిస్తే అందుబాటులోకి తెచ్చి మెరుగైన వైద్యం అందిచ్చాల్సింది పోయి వాటిని ప్రయివేట్ పరం చేయడం దుర్మార్గపు చర్య అని, దివంగత మహానేత వైఎస్ విద్య వైద్యాన్ని చేరువ చేస్తే, చంద్రబాబు వాటిని ప్రయివేట్ పరం చేసి పేదవిద్యార్థులకు వైద్యవిద్యని దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, పులివెందుల మెడికల్ కాలేజీ కి వైద్యశాలకు వైఎస్ పేరు తొలగించాలని చూస్తున్నారని కానీ ప్రజల గుండెల్లో ఆయన పేర చిరస్థాయిగా నిలిచిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలను అమ్మే కార్యక్రమానికి తెర లేపారని, మా హయం లో కాలేజీ కి హాస్పిటల్ కి కావలిసిన పరికరాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి రోజుకు ఓ పి 700 నుంచి వేయి మందిదాకా ప్రతి రోజు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



తీసుకుంటున్నారు తమరు మీ స్థానిక ఎమ్మెల్సీనీ పంపించి పులివెందుల మెడికల్ కాలేజీ పూర్తికాలేదు అన్ని విష ప్రచారం చేస్తున్నారని, పులివెందుల మెడికల్ కాలేజీ కి ఎన్ ఎమ్ సి 2024-25కు సంబంధించి 50 ఎమ్ బి బి ఎస్ సీట్లు మంజూరు చేస్తే వస్తే మేము సౌకర్యాలు కల్పించలేము అని చెప్తూ మాకు సీట్లు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని, జగన్ మోహన రెడ్డి ప్రజలందరి మంచి విద్య మెరుగైన వైద్యం అందించాలని ఎంతో కష్టపడి 17 మెడికల్ కాలేజీ లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న పోర్ట్ లు అన్ని ప్రభుత్వ ఆస్తులు అమ్మాడానికి సిద్ధం చేశారని, వైజాగ్ స్టైల్ ప్లాంట్ కేంద్రం అమ్మకానికి పెడితే వాళ్లకు మద్దతు అందిస్తున్నారని, బాబు నైజం సంపద సృష్టించడం కాదు.. సంపదను అనునాయులకు దోచిపెట్టడమే లక్ష్యమని, ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉండగా కానీ చంద్రబాబు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని,జగన్ సూపర్ స్పెషలిటీ వైద్యశాలల హబ్ గా ఏర్పాటు చేయాలని చూశారని, అందుకే అన్ని జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషలిటీ వైద్యశాలలు నిర్మించారని, ప్రైవేట్ పరం చేస్తే దుర్మార్గపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అభూత కల్పనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే అబాసుపాలు కావడం ఖాయం తధ్యమని, మెడికల్ కాలేజీ లను ప్రైవేటికరణ చేయకుండా మేము మా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా నిరసనలు తెలియజేస్తామని, నిజాన్ని అబద్ధం చెయ్యాలనుకోవడం సరికాదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అవకాశం వచ్చినప్పుడు అన్ని విధాల బుద్ధి చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ ,కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా నాయకులు మరియు పులివెందుల నియోజకవర్గం పార్టీ ముక్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

## దోమలను నివారిద్దాం - సంపూర్ణ ఆరోగ్యవంతులుకండి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** దోమలను నివారిద్దాం సంపూర్ణ ఆరోగ్యవంతులు కావలని సబ్ యూనిట్ అధికారి ఐ. సుబ్బ రాయుడు అన్నారు. పట్టణంలోని సోమవారం విద్యానగర్ , మహబూబ్ నగర్ సి హెచ్ సి పరిధిలోని మురికి నీరు కుంటలో దోమలను నివారణకు ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దోమ నీటిలో గుడ్డుదశ , లార్వా దశ, పిపా దశ ను ఆయిల్ బాల్స్ పూర్తిగ నివారించడం జరుగుతుందన్నారు ధీని వలన దోమలను ఉత్పత్తి కాకుండ పూర్తిగా అరికట్టచ్చున్నారు ఫ్రైడే , డ్రై డే కాక ప్రతి రోజు ఇంటి పరిసరలను శుబ్రం చేసుకోవాలన్నారు . టైర్లు కొబ్బరి బొండాలు, వాడని రోళ్ళు , కుండలు, డ్రమ్ములు కూలర్లలో నీరు నిలువ లేకుండా చేసుకోవలెను. అలాగే వైద్య సిబ్బంది ప్రతి రోజు లార్వా సర్వే, జ్వరం సర్వే లు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు దోమల నివారణకు చర్యలు తీసుకుంటే పూర్తిగా అరికట్టొచ్చున్నారు. ప్రభుత్వ అసుపత్రులలో మేరుగైన వైద్యం ఉందని ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి వేల రూపాయాలు పోగోటుకోవద్దని అన్నారు.అలాగే పాఠశాలలు, అంగనవాడీ, హాస్టళ్లలో బోజనాలను పరిశీలించి శుభ్రత పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమములో హెల్త్ అసిస్టెంట్లు వీరి.జనార్ధన్ రావు, శ్రీ రామయ్య , వెంకటసుబ్బయ్య సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, ఎ ఎన్ ఎం లు ఆశలు పలుగొన్నారుద.

## గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రతకు సహకరించాలి

### జడ్పీ సీఈవో ఓబులమ్మ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని జడ్పీ సీఈఓ ఓబులమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆకస్మికంగా గ్రామాన్ని తనిఖీ చేసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన డబ్బాలలో చెత్తను గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సూచించారు. గ్రామ ప్రజలు గ్రామ పరిశు భ్రతకు సహకరించాలని కోరారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డి ఎల్ డి ఓ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ద్వారా వచ్చిన వివిధ సర్వేలను నిర్దిష్ట సమయాలలో పూర్తిచేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులకు తగు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామయ్య , పంచాయతీ కార్యదర్శి, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

KADAPA కడప జిల్లా

16 - 09 - 2025 మంగళవారం

## భగత్ సింగ్ నగర్ వాసుల నోటీసులకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**బద్వేల్ ఆర్డీవో శాశ్వతమైన పరిష్కారం చేస్తామంటూ హామీ - భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న పేద ప్రజల పైన వైసీపీ నాయకులు కక్ష సాధింపు చేయడం తగదు - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ ఆర్డిఓ కార్యాలయం నందు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి భగత్ సింగ్ నగర్ కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని గత 11 సంవత్సరాలుగా పేద ప్రజలు ఎందుకు పనికిరాని అటువంటి స్థలాన్ని పునరావాస్యంగా ఏర్పాటు చేసుకొని నేడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పక్క గృహాలు నిర్మించుకొని కూలినాలు చేసుకొని జీవిస్తా ఉంటే నేడు రెవెన్యూ అధికారులు నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని కొంతమంది వైసీపీ నాయకులు దాన్ని కాజేయాలనేటువంటి ఉద్దేశంతో కోర్టులో ఉన్నారంటూ కోర్టును ఆశ్రయించడం తమకు తగదని పేద ప్రజల పైన ఎందుకంత వైసీపీ నాయకులకు పగ ఉందో అర్థం కాలేదని ఆ నాయకుల ఇల్లులు కూడా చెరువు పోరంపోకులోనే నిర్మించుకున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా ఇలాంటి కార్యక్రమాలు వైసిపి నాయకులు మానుకోవాలని ప్రజల సమస్యల పట్ల పేద జనాలకు మేలు చేకూర్చే విధంగా ఆలోచించాలి తప్ప పేద ప్రజలను ఇబ్బంది పెట్టి వారి నోరు కొట్టాలని చూస్తే కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ఎంతటి ఉద్యమానికైనా వెనకాడమని ఆయన అన్నారు. 11 సంవత్సరాలుగా కాపురం ఉంటున్న భగత్ సింగ్ నగర్ వాసులకు



మౌలిక సౌకర్యాలు కల్పించాలని అలాంటి చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టాలని కాదు కూడదు అంటే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ గారు ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ బద్వేల్ పట్టణ కార్యదర్శి. పి బాలు పట్టణ సహాయ కార్యదర్శులు నల్లి పోగు నాగేశం పొంగూరు నాగరాజు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ గూడూరు పెంచలయ్య విజయమ్మ జి ఎల్ నరసింహ నాగేష్ శాఖా కార్యదర్శులు నాగ సుబ్బయ్య రమణయ్య సుబ్బారెడ్డి వెంకటయ్య నాయకులు సంజీవ్ ఏసన్న వెంకటేశు మరియు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరాలు

**సమాజ ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించండి - రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ**




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** జాతీయ సేవా పథకం ద్వార సమాజ ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పద్మ అన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్- 9 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె . శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె మండలం, శివాజీ నగర్లో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ,,, విశ్వ విద్యాలయ పరిధిలో అన్ని కాలేజీల్లో 70 ఎన్ఎస్ఎస్ యూనిట్లు మాత్రమే ఉండేవి అవి ఈవేళ 100 యూనిట్లకి పైగా అభివృద్ధి చెందడం గొప్ప విశేషమన్నారు ఈ వారం రోజు క్యాంపులో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర , స్టేట్ ఎండ్ నేషనల్ వెల్ఫేర్ స్కీమ్స్ పై అవగాహన కల్పించడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రోగ్రాం ఆఫీసర్ కు సూచించారు. ఎన్ఎస్ఎస్ కడప జిల్లా సమన్వయకర్త డాక్టర్ వెంకట రామా రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ - 9 సేవలు ఆదర్శనీయమన్నారు. శివాజీ నగర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్ టీచర్ సరస్వతి, జ్యోతి మాట్లాడుతూ యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 9 వాలంటీర్స్ మా స్కూల్ పరిసరాలలో చాలాసార్లు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గతంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేస్తూ అవగాహన కార్యక్రమలు చేపట్టారని వివరించారుమ. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీస్ సి. నారాయణ రెడ్డి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు,ఏఎంసి చైర్మన్ షఫీ నాయక్ లకు సన్మానం



**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర నూర్ బాషా,దూదేకుల కార్పోరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు,లక్కిరెడ్డి పల్లి మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మెన్ షఫీ నాయక్ ను సోమవారం చిన్న చౌక్ లో కడప జిల్లా ఆర్. ఎం.పి.,పి.ఎం.పి.అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరుశేర్ల ఆంజనేయులు ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా ఆర్ఎంపి, పి.ఎం.పి అసోసియేషన్ లో షఫీ నాయక్, వీరభద్రుడు లు తమవంతు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల సురేష్ బాబు మాట్లాడుతూ మాధవరం 1 లో వీరభద్రుడు ఆర్ఎంపీ గా 30 సంవత్సరాల నుంచి ప్రథమ చికిత్స కేంద్రం ద్వారా సేవలందిస్తున్నారని తెలిపారు. షఫీ నాయక్ లక్కిరెడ్డిపల్లి లో 25 సంవత్సరాలు గా ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తున్నారని చెప్పారు. అనంతరం వీరభద్రుడు, షఫీ నాయక్ లు మాట్లాడుతూ తాము ఈ స్థాయిలో ఉన్నామంటే ఆర్ఎంపీగా ప్రజలకు సేవలు అందించడం కూడా ఒక కారణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ల దృష్టికి ఆర్ఎంపీల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.అనంతరం వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు పెద్ద ఎత్తున హాజరై శాలువాలు వేసి, పూలమాలలతో షఫీ నాయక్, వీరభద్రుడు లను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కడప జిల్లా ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ శివకుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, రామకృష్ణ,రవి కుమార్,అబ్దుల్ మజీద్,బాబ్జి,గురు ప్రసాద్, పుల్లయ్య,ఫరీద్, ఎం.రాణెమ్మ,సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ నందు ఘనంగా ఇంజనీర్స్ డే



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఇంజనీర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ జి. అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థు లందరూ శ్రద్ధగా చదువుకొని దేశానికి నిస్వార్థ సేవ చేయాలని ఎన్నో క్రొత్త ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. ప్రారంభోపన్యాసం చేసిన ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలను వారు దేశానికి మరీ ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రానికి అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖాధిపతులు శ్రీ పార్థసారథి, శ్రీ శివ కుమార్, శ్రీ చంద్రశేఖర్, డా. మహేష్, డా. హెన్రీ థామస్, శ్రీ చంద్ర బోస్, శ్రీ విశ్వేశ్వరయ్య గారి బహుముఖ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు స్నేహలత మరియు దినేష్ చంద్ర నిర్వహించగా సుధాంశు వందన సమర్పణ చేశారు.

## ఆర్. ఎం. పి లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

**డిప్యూటీ జిల్లా వైద్య అధికారి మల్లేష్**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఆర్. ఎం.పిలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆర్ ఎం పి లకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. బోర్డు పైన ప్రథమ చికిత్స కేంద్రం (ఫస్ట్ ఎయిడ్ సెంటర్) అని మాత్రమే రాయాలని.ఆర్. ఎం. పి పేరు ముందు 'డాక్టర్' అనే పదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదన్నారు. ఆర్ ఎం పి లు కేవలం చిన్నపాటి రోగాలు, గాయాలకు మాత్రమే చికిత్స చేయాలని. జ్వరం, దగ్గు, జలుబు వంటి సాధారణ సమస్యలకు ప్రాథమిక మందులను మాత్రమే ఇవ్వాలని తెలిపారు. వైద్యం, ఆరోగ్యంపై ప్రాథమిక సలహాలు ఇవ్వడం, పౌష్టి కాహారం, పరిశుభ్రత ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. క్లిష్టమైన రోగాలతో బాధపడుతున్న లేదా శస్త్రచికిత్స అవసరమైన రోగులను పెద్ద ఆసుపత్రులకు లేదా ప్రత్యేక వైద్య నిపుణుల వద్దకు పంపించాలని. క్యాన్సర్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వంటి వాటికి చికిత్స చేయకూడదని హెచ్చరించారు.పై నిబంధనలను ఉల్లంఘిస్తే ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసి, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## చెన్నవరం స్మశానం పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం కత్తెర గండ్ల పంచాయతీ చెన్నవరం గ్రామంలో దూదేకుల స్మశాన వాటిక పై గ్రీవెన్స్ లో సోమవారం కడప జిల్లా కలెక్టర్ .కు ఫిర్యాదు చేశారు ఆయన వెంటనే స్పందించి ఆర్డీవోకు ఫోన్ ద్వారా చెన్నవరం గ్రామంలోని గ్రామం మొత్తం అయినటువంటి 1601 సర్వే నెంబరు మరియు 1617 సర్వేనెంబర్ లలో సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు ఆదేశించారు అదే కాకుండా స్మశాన వాటికకు ఎకరా స్థలాన్ని దూదేకులకు స్మశాన వాటిక చూపించే ఏర్పాటు చేయాలని ఏడి మురళీకృష్ణ కు చెప్పడం జరిగినది అంతేకాకుండా కాశినాయన ఎమ్మార్వో కు కూడా ఫోన్ చేసి వెంటనే గ్రామ కంఠం ఆక్రమించుకొని ఉండే వాటిని తొలగించి బోర్డును ఏర్పాటు చేయాలని ఆయనకు సూచించారు అంతేకాకుండా కత్తెర గండ్ల శివాలయం కు రంగసముద్రం పొలంలోని 930/1 సర్వే నెంబర్లో 35 సెంట్లు గంగాధర్ ఆచారి రిజిస్టర్ చేపించారు అని దానిని కూడా వెంటనే స్వాధీన పరుచుకొని వాళ్లకు 35 సెంట్లు భూమిని చూపించాలని ఆర్డీవో గారికి సూచించారు ఆర్డిఓ గారు స్పందిస్తూ వెంటనే ఈ రెండు పనులను పూర్తి చేస్తానని ఆయన చెప్పారు కార్యక్రమంలో శివాలయం చైర్మన్ బైరిశెట్టి శ్రీనివాసులు,రమణారెడ్డి పాల్గొన్నారు

## హెచ్‌పీసీఎల్ టెండర్లలో కడప స్థానికులకు చుక్కెదురు

**టెండర్లు తమిళనాడు వారికి.. కడప డ్రైవర్లు రోడ్డున**

**ట్యాంకర్లు ఇంటి వద్దే.. నెలకు ?85,000 ఈఎంఐల భారం**

**ప్రభుత్వం స్పందించకపోతే చావే గతి: బాధితుల ఆవేదన**

**కడప మేజర్‌న్యూస్ :** గత ఎన్నో ఏళ్లుగా కడప లోని హెచ్‌పీసీఎల్ కంపెనీపై ఆధారపడుతూ డ్రైవర్లు, మరియు చిన్న ఓనర్లు తమ జీవనాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు, అయితే ఇటీవల కంపెనీ చేపట్టిన టెండర్ ప్రక్రియలో స్థానికులకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది, ఇప్పటికే సంవత్సరం పైగా ఇంటి వద్ద మా వాహనాలను నిలిపి ఉంచాల్సి వచ్చింది. నెలకు రూ.85,000ల వరకు ఈఎంఐలు చెల్లిస్తూ మేము తీవ్ర ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయాం. డ్రైవింగ్‌నే జీవనాధారంగా భావించి జీవితాంతం కష్టపడిన మాకు ఇలా వ్యవస్థే దూరమవుతుందని ఊహించలేదు అని పలువురు వేదన వ్యక్తం చేశారు, కడప చివర్లలోని హెచ్పీసీఎల్ కంపెనీ దగ్గర డ్రైవర్ కం ఓనర్లు మీడియాతో మాట్లాడుతూ హెచ్‌పీసీఎల్ నుంచి టెండర్లు దక్కుతాయన్న నమ్మకంతో మేము నిరీక్షించాం కానీ టెండర్లు తమిళనాడు పెద్ద పెద్ద ట్రాన్స్‌పోర్టర్లకు, కొంతమంది పెద్ద ట్రాన్స్పోర్ట్ వారికి మాత్రమే ఇచ్చారు, కడప జిల్లా స్థానికులమైన మేము ఎవరిని అడగాలి, ఈ విషయాన్ని పలుమార్లు కంపెనీ యాజమాన్యానికి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని బాధితులు చెబుతున్నారు, ఇక్కడే కంపెనీ ఉంది. అయినా మేమే నిర్లక్ష్యం చేయబడ్డాం. కంపెనీతో బంధం ఉండి కూడా మాకే ఇలా న్యాయం జరగకపోతే మిగతావారికి పరిస్థితి ఎలా ఉంటుంది అంటూ ప్రశ్నిస్తున్నారు, ప్రభుత్వం స్పందించాలి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఆయిల్ సంస్థల ఉన్నతాధికారులు స్పందించి స్థానిక డ్రైవర్లు, ఓనర్లకు న్యాయం చేయాలి, లేదంటే మాకు బతుకే భారంగా మారుతోంది చావే గతి అంటోంది అని బాధితులు ఆవేదనతో అంటున్నారు, దయవుంచి మాకు న్యాయం జరగాలని కోరుకుంటున్నామన్నారు..



## వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు..!

వాసవి క్లబ్ అధ్యక్షుడు సిద్దయ్య



**బద్వేల్, మేజర్‌న్యూస్ :**వాసవిక్లబ్ మరియు వనితక్లబ్ బద్వేల్ వారి అధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు సోమవారం శ్రీ మోక్షగుండంవిశ్వేశ్వరయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆయనచిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీర్ శ్రీ మోషగండ విశ్వేశ్వరయ్య జయంతి ఉత్సవాలను నిర్వహించడం మన పూర్వజన్మ సుకృతమని అన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న యువతి యువకులు ఆయనను నిదర్శంగా తీసుకొని మరిన్ని అద్భుతమైన కట్టడాలు నిర్మించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఆయన నిర్మించిన ఎన్నో నిర్మాణాల వల్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారన్నారు. ఈ సంధర్భంగా పట్టణంలో పోరుమామిళ్ల రోడ్డులో నివాసం ఉంటున్నా తులసి సుమంత్ యువ ఇంజనీర్ ను ఘనంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఇతను బి.టెక్ పూర్తి చేసుకొని మన బద్వేల్ టౌన్ లో హౌస్ ప్లానింగ్ లు కావలి అనుకున్నా వారికి ప్లానింగ్ లు ఇస్తుంటారు.వారికి ఈరోజు ఇంజనీరింగ్ డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ఆర్యవైశ్య వర్ధకసంఘం అధ్యక్షులు శ్రీ కొండపల్లిచిన్ని సుబ్బారావు గారు, అంతర్జాతీయ కార్యక్రమ సమన్వయకర్త శ్రీ కుప్పం వెంకట సుబ్బారావు గారు, శ్రీ దోతంశెట్టిజయకుమార్ గారు,ఆర్యవైశ్య వర్ధకసంఘం కార్యదర్శి శ్రీ ఉరుమి శ్రీనివాసులు గారు, వాసవిక్లబ్ అధ్యక్షులు అనుములశెట్టి సిద్దయ్య గారు, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట్ల ధనలక్ష్మి కోశాధికారి ఉరుమి పద్మావతి వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాగు ఉధృతికి కొట్టుకుపోయిన ఎడ్లబండి - ఎద్దులు మృతి




**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** అకస్మాత్తుగా సాగిన వాగు ఉధృతికి ఎడ్లబండి కొట్టుకునిపోయి రెండు ఎద్దులు చనిపోయిన హృదయవిదారక ఘటన సోమవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని సుంకేసుల గ్రామానికి చెందిన మద్దూరి ఆదిరెడ్డి ఎద్దులను సేద్యము తదితర వ్యవసాయ పనులను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సొంత ఇల్లు కూడా లేని మద్దూరి ఆదిరెడ్డి కడు పేద స్థితిలో ఉంటూ అక్కడక్కడ అప్పులు చేసుకుని ఎద్దులను కొని వ్యవసాయ పనులకు వినియోగిస్తూ వస్తున్నాడు. రోజూ మాదిరిగానే సోమవారం నాడు కూడా తన ఎద్దులను బండిని తీసుకొని వ్యవసాయ పనుల నిమిత్తం తుడుమలదిన్నె కి సమీపంలో ఉన్న పొలాలకి వెళ్ళాడు పని ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో అక్కడ ఉన్న చిన్న వాగుని దాటుతుండగా వాగు ఉధృతి ఒక్కసారిగా పెరిగి ఎడ్లబండి, ఎద్దులు, ఆదిరెడ్డి తో సహా వాగు ప్రవాహానికి కొట్టుకొని పోయారు. ఆదిరెడ్డి చేతికి అందిన చెట్టును పట్టుకొని నిలవగా ఎద్దులు బండితో సహా మునిగిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానికులు మరియు సుంకేసుల వాసులు వాగులో వెతకగా అప్పటికే ఎద్దులు మరణించాయి. జీవనాధారంగా ఉన్న దాదాపు రెండు లక్షల రూపాయల విలువైన ఎద్దులను కోల్పోవటమే కాక ఎద్దుల కోసం చేసిన అప్పులతో పూర్తిగా కుటుంబంతో సహా కుప్పకూలిపోయాడు. కడు పేద రైతు అయిన రైతు ఆదిరెడ్డి ని ప్రభుత్వం చేయూత నిచ్చి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

వైయస్ఆర్‌సీపీ అభ్యంతరం చెప్పిన అంశాలపైనే సుప్రీం స్టే
రాజ్యాంగ ఉల్లంఘన జరిగే ఏ అంశాన్నీ వైయస్ఆర్‌సీపీ సహించదు
స్పష్టం చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** వక్ఫ్ సవరణ చట్టం-2025 లో పలు అంశాలపై స్టే విధిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వైయస్ఆర్‌సీపీ స్వాగతిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా స్పష్టం చేశారు. కడపలోని తన నివాసంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంకి వ్యతిరేకంగా మొదట్నుంచి వైయస్ఆర్‌సీపీ పోరాడుతూ వచ్చిందని, ఆ మేరకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాలతో పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపీలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారని గుర్తుచేశారు. తనని కలిసిన ముస్లిం మత పెద్దలతో చెప్పిన మాట ప్రకారం పార్లమెంట్‌లో బిల్లు పాసైనప్పటికీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాలతో సుప్రీంలో న్యాయం పోరాటం చేశామని, దాని ఫలితంగానే కొన్ని అంశాలపై స్టే వచ్చిందని అంజద్ బాషా వివరించారు. భవిష్యత్తులోనూ రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన ఏ అంశాన్నీ వైయస్ఆర్‌సీపీ చూస్తూ ఊరుకోదని హామీ ఇచ్చారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని రాష్ట్రంలో నమ్మకంగా చెప్పిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాత్రం, పార్లమెంట్‌లో అనుకూలంగా ఓటేసి ముస్లింలకు వెన్నుపోటు పొడిచారని అంజద్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... బిల్లుపై సుప్రీంకోర్టులో వైయస్ఆర్‌సీపీ పిల్ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం-2025లో అనేక అంశాలు రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయని దేశంలోని అనేక సంఘాలు, పార్టీలు సుప్రీంకోర్టుని ఆశ్రయించాయి. అయినప్పటికీ తమకున్న బలంతో లోక్‌సభ, రాజ్యసభలో ఆ బిల్లును ఆమోదింపజేసుకున్నారు. కానీ వైయస్




జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైయస్ఆర్‌సీపీ ఎంపీలు రెండు సభల్లోనూ ఈ బిల్లును వ్యతిరేకంగా ఓటు వేయడం జరిగింది. పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు పాసైనప్పటికీ ముస్లిం మైనారిటీ సోదరుల హక్కులకు భంగం వాటిల్లకూడదనే లక్ష్యంతో వైయస్ఆర్‌సీపీ న్యాయపోరాటం చేస్తూ వస్తోంది. ఈ బిల్లులో అనేక అంశాలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నాయని, పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్న ఈ బిల్లును మొదటి నుంచీ వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకిస్తూ వస్తోంది. వాటినే ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టులో వైయస్ఆర్‌సీపీ తరఫున పిల్ వేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న లౌకిక, ప్రజాసంఘాలు వక్ఫ్ సవరణ చట్టం-2025కి వ్యతిరేకంగా మొత్తం సుప్రీంలో 127 కేసులు పిల్స్ నమోదు చేశాయి. వాటిపై సుప్రీం విచారణ జరిపి మధ్యంతర ఉత్తర్వులు వెలువరించిందని అంజద్‌బాషా తెలిపారు

## ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి

డిఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. నాగరాజు అన్నారు.సోమవారం బ్లడ్ సెల్ కమిటీ , జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్‌ఈ కార్యక్రమము నందు డిఎంహెచ్ఓ మాట్లాడుతూ స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యకరమైన స్త్రీ, శక్తివంతమైన కుటుంబం) సెప్టెంబర్ 17, 2025 - అక్టోబర్ 2, 2025 నిర్వహించునట్లు తెలిపారు. బ్లడ్ బ్యాంకు పనితీరు సమీక్షిస్తూ 30 శాతం బ్లడ్ యూనిట్లు ప్రతి ప్రైవేట్ బ్లడ్ బ్యాంకు గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకు కి ఇవ్వాలని హెచ్చరించడం జరిగింది. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అని రాష్ట్రంలో దాదాపు 30 శాతం మంది గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి ప్రసవ సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే రక్తం అందించక తప్పదనీ, అదేవిధంగా తలసీమియా వ్యాధితో బాధపడే పిల్లలకు రక్త మార్పిడి తప్పనిసరి, వీరికి మాత్రమే కాకుండా ప్రమాదాలు మరియు శస్త్ర చికిత్సల వల్ల రక్తం కోల్పోయిన వారికి రక్తం అందించాల్సిన అవసరం ఉంటుందనీ, ఒకరు దానం చేసిన రక్తం నుంచి ఎర్ర రక్త కణాలు, ప్లేట్లెట్స్, సిరాస్ తదితరాలుగా విడగొట్టి ఎక్కువ మందికి ఉపయోగపడేలా అందించగల సాంకేతిక పరిజ్ఞానం మనకు అందుబాటులో ఉంటుంది. జిల్లా లేప్రాసి ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ రవి బాబు గారు మాట్లాడుతూ కడప జిల్లాలో పదికి పైగా రక్తదాన ఆర్గనైజేషన్లు పనిచేస్తున్నాయి ఇందులో వేలాది మంది దాతలు వివిధ సందర్భాలలో రక్త దానం చేస్తున్నారు. ఒక్కొక్కరు 20 దఫాలకు పైగా రక్తదానం చేసిన వారు ఉన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ విభాగం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాస్కర్, డా.రాజేంద్ర, మెడికల్ ఆఫీసర్, బ్లడ్ బ్యాంకు , కడప, డాక్టర్ గోపాల్ మెడికల్ ఆఫీసర్, ప్రొద్దటూరు, బ్లడ్ బ్యాంకు పలు బ్లడ్ బ్యాంకుల సిబ్బంది, ప్రసాద్ డిస్ట్రిక్ట్ సూపర్వైజర్,అబ్దుల్ సాదిక్, ప్రోగ్రమ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## పాత వంతెనతోదారి మళ్లింపు

కుందూవరదలతో సమస్య
వెల్లాలపుణ్యక్షేత్రం భక్తులకు ఇక్కట్లు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** పొరుగు జిల్లాల్లో కురిసే వర్షాలకు కుందూనదికి తరచుగా వరద ప్రవాహం ఎక్కువ అవుతోంది పుణ్య క్షేత్రమైనవెల్లాల సమీపం లోని కుందూనదిపై నిర్మించిన పాత వంతెన వరద ప్రవాహంతో మునిగిపోతుంది ఆ సమయంలో బైపాస్ రోడ్డు వెంబడి ఆర్టీసీ బస్సులను ఇతర వాహనాలను మళ్ళిస్తున్నారు కుందూ వరదల వల్ల ఇక్కడ రాకపోకలు నిలిచిపోతున్నాయి పుణ్యక్షేత్రమైన వెల్లాలకు వచ్చే భక్తులు ఆ గ్రామ ప్రజలు బాలికల గురుకుల పాఠశాల సిబ్బంది పగడాల గ్రామానికి ఇబ్బందిగా ఉంది బైపాస్ రోడ్డు నుంచి ప్రయాణికులు భక్తులు నడిచి రావాల్సి వస్తుంది బైపాస్ రోడ్డులో వృద్ధులు ఆర్టిసి బస్సు దిగి వెల్లాలంటే అవస్థలు పడుతున్నారు వెల్లాల పుణ్యక్షేత్రంలో శనివారం ఇతర పర్వదినాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది పాత వంతెన సమీపంలోని పాతశివాలయం వద్ద నుండి బైపాస్ రోడ్డు వరకు మళ్లింపురహదారిని ఏర్పాటు చేశారు ఈ మళ్లింపు దారికి ఉపాధి హామీ పథకం నిధులు రూ15 లక్షలతో డబ్ల్యూబిఎం రోడ్డును నిర్మించారు అయితే ఆ దారిపై సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగితేరాకపోకలకు ఉపయోగకరంగా ఉంటుంది కుందూనదిపై నిర్మించిన పాత వంతెన ప్రమాదకరంగా ఉంది పాత శివాలయం వద్ద నుండి బైపాస్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని భక్తులు ప్రజలు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ నిర్మాణం వల్ల కొత్త వంతెన పై నుండి రాకపోకలకు మార్గం సుగమం అవుతుంది

## డీఎస్సీలో మెరిసిన గ్రామ ఆణిముత్యం

ఉపాధ్యాయుడుగా ఎంపికైన గుడిమే అనిల్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం సింగరాయ పల్లె కు చెందిన శ్రీ.శే గుడుమే స్వామినాథం కుమారుడు అనిల్ , ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో అత్యంత ప్రతిభ కనబరిచారు.. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు.. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగం నందు జిల్లాలో 14వ ర్యాంకు అనిల్ సాధించారు.. ప్రస్తుతం అనిల్ తిరుపతిలో పాఠశాలలో పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.. తనకు ఉద్యోగం రావడానికి తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు తెలుగుదేశం ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో అనిల్ కు ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం పట్ల పలువురు బంధుమిత్రులు స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.